నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

సోమవారం 16 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 16, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES


## మూడోసారి జైత్రయాత్ర షురూ..



**2018 ఎన్నికలకు ముందు** హుస్నాబాద్‌లో ఆశీర్వాద సభ నిర్వహించి ఏకంగా 88 సీట్లు గెలుపొందామని, ఈ ఎన్నికల్లోనూ ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి అధిక సీట్లు గెలిచి రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధిస్తామని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదికగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2014లో హుస్నాబాద్‌కు ఎన్నికల సభకు వస్తూ హెలికాప్టర్ నుంచి చూస్తే రాళ్లు, రప్పలు, ఎండిన పొలాలు, బీడువారిన భూములు మాత్రమే కనిపించాయని, తొమ్మిదిన్నరేండ్ల తరువాత ఇప్పుడు చూస్తే కనుచూపు మేర పచ్చని పంట పొలాలు, నిండుగా ఉన్న చెరువులు, కుంటలను చూస్తుంటే సంతోషం అనిపించిందన్నారు. గౌరవెల్లి లాంటి ఎన్నో ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేసినా వెనుకడుగేయలేదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, పనులను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, స్థానిక నాయకులు తన దృష్టికి తెచ్చారన్నారు. అన్నింటినీ పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ సభా వేదికగా హామీ ఇచ్చారు. తలలో నాలుకలా ఉండే సతీశ్‌కుమార్‌ను 50నుంచి 60వేల మెజార్టీతో గెలిపించాలని సీఎం పిలుపునిచ్చారు.

*– సిద్దిపేట ప్రతినిధి(నమస్తే తెలంగాణ)/హుస్నాబాద్, అక్టోబర్ 15*



హుస్నాబాద్ సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్

# హుస్నాబాద్ గెలుపు గడ్డ

.. 2లో

## ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సాధిస్తాం..

- వొడితెల సతీశ్‌కుమార్‌ను 50నుంచి 60వేల మెజార్టీతో మూడోసారి గెలిపించండి
- నియోజకవర్గంలో పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తా
- సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- 'గౌరవెల్లి' కాలువల నిర్మాణానికి రూ.250 కోట్లు ఇచ్చాం..
- ఐదారు నెలల్లో గౌరవెల్లిని ప్రారంభిస్తాం..
- కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం
- శనిగరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయిస్తాం
- హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

జనసంద్రమైన సభా ప్రాంగణం



## దాసరికి బీ ఫాం



పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆదివారం హైదరాబాద్‌లో బీ ఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఎం ఆశీస్సులు తీసుకున్నారు.

**- పెద్దపల్లి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)**

# మ్యానిఫెస్టో సూపర్

## ప్రజాకాంక్షలకు అద్దం.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం

- సకల జనులు మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రాధాన్యం
- 'కేసీఆర్ బీమా'తో బీపీఎల్ కుటుంబాలకు ధీమా
- ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుతో ఆరోగ్యానికి భరోసా
- వృద్ధులు, దివ్యాంగులకు మరింత ఆసరా
- ₹400కే సిలిండర్‌తో తగ్గనున్న భారం
- రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం
- పెట్టుబడి సాయం పెంపుతో రైతుకు ప్రోత్సాహం
- అగ్రవర్ణాల్లో పేదల కోసం గురుకులాలు
- గులాబీ ఎన్నికల ప్రణాళిక అద్భుతమన్న వివిధ వర్గాలు
- అధినేత కేసీఆర్ ప్రకటనపై హర్షాతిరేకాలు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు

పెద్దపల్లి: బీఆర్ఎస్ నాయకులకు స్వీటు తినిపిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి

.. IVలో



బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజా ఆకాంక్షలకు అద్దం పట్టింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక, సకల జనం మెచ్చేలా ఉన్నది. ఎప్పటిలాగే అధినేత తన మానవీయతను మరోసారి బయటపెట్టగా, పేద, మధ్య తరగతి వర్గాల సంక్షేమం ప్రస్ఫుటమైంది. దళితబంధు, గృహలక్ష్మి యధావిధిగా అమలు చేయడం, రైతుబీమా తరహాలో బీపీఎల్ కుటుంబాలకు 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా', ఆరోగ్యశ్రీ పరిమితి, వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్ల పెంపు, పేద మహిళలకు జీవనభృతి, ₹400కే సిలిండర్, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, రైతుబంధు కింద పెట్టుబడి సాయం పెంపు, అగ్రవర్ణాల్లో పేదల కోసం గురుకులాలు, అసైన్డ్ భూములకు పట్టాలు, ప్రభుత్వోద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీలు ఇలా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా మ్యానిఫెస్టోను రిలీజ్ చేయడంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు చేసుకున్నారు. కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి, అభిమానం చాటుకున్నారు. ఇది జనం మెచ్చేలా ఉందని, బడుగుబలహీన వర్గాల ప్రజలు, ఉద్యోగులు, అగ్రవర్ణాల పేదలందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**- పెద్దపల్లి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)**